# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )
తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,
డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్. 9440064440

సర్క్యులర్ నెం.4/2022 తేది. 19-01-2022

## గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలతో...

**డియర్ కామ్రేడ్స్,**

2021 వ సంవత్సరము వెళ్ళి పోయింది. 2022 లో అడుగు పెట్టినాము, కానీ కరోనా మాత్రము వదలడము లేదు. దీనికి తోడు ఒమిక్రాన్ అనేది మొదలైంది. ఇవి రెండు మన దేశాన్నే కాదు, ప్రపంచాన్ని గడగడలాడిస్తున్నాయి. వీటి భారిన పడకుండా యుండాలంటే మన జాగ్రత్తలో మన ముండటము మంచిది. తప్పని సరిగా మాస్కు ధరించి, శానిటైజర్స్‌ను వాడుతు జాగ్రత్తగ యుండాలని విజ్ఞప్తి. ఆలసత్వం అసలే వద్దు, జాగ్రత్త పడుదాము.

1. మన యూనియన్ జాతీయ కార్యవర్గ సమావేశములు తేది. 07-01-2022 నుండి 08-01-2022 వరకు గౌహతి పట్టణములో జరిగినవి. దాదాపు అన్ని రాష్ట్రాల ప్రతినిధులు హాజరైనారు. అస్సాం సర్కిల్ చాలా చిన్నది. అయినా అచ్చటి కామ్రేడ్‌లు ధైర్యంగా సమావేశాలు నిర్వహించి సహకరించినారు. వారి వ్యవహార శైలి అందరిని ఆకట్టుకున్నది. తెలంగాణ సర్కిల్ తరపున వారికి విప్లవాభివందనములు. మన రాష్ట్రం నుండి సర్కిల్ కార్యదర్శి మరియు హైదరాబాద్ జిల్లా కార్యదర్శి, ఆల్ ఇండియా ఆహ్వానితులు మరియు 8 మంది కామ్రేడ్‌లు ఈ సమావేశలకు హాజరైనారు. వారికి ధన్యవాదములు, ముందుగా జెండా కార్యక్రమము ఆ తర్వాత అస్సాం వారి పద్ధతితో సాంస్కృతిక కార్యక్రమములు జరిగినవి. ఆ కళాకారులు అందరి మన్ననలను పొందినారు. వారికి కూడా ధన్యవాదములు. ఆ రాష్ట్ర సి.జి.ఎం. శ్రీ పాయి గారు, కామరూపు పి.జి.ఎం. చౌరాసియా గారు మరియు డి.జి.ఎం. (ఎ) లు సభకు హాజరై సందేశానిచ్చారు. ముఖ్యంగా వారు ఎన్.ఎఫ్.టి.ఇ. పని తనాన్ని పొగిడినారు. బి.ఎస్.ఎన్.ఎల్.కు తొందరలో మంచిరోజులు రాగలవని తెలియజేశారు. వచ్చిన రాష్ట్రాల ప్రతినిధులందరు నోటీస్‌లో నున్న ఏజెండాపై సుదీర్ఘంగా చర్చించినారు. వారి అభిప్రాయాలు కూడా తెలియజేశారు. కా॥ సి. సింగ్ గారు మన ప్రధాన కార్యదర్శి విపులంగా అన్ని సమస్యలపై వివరంగా తెలియజేశారు. వాటిలో ముఖ్యంగా 3వ వేజ్ రివిజన్ పరిస్థితి, కారుణ్య నియామకాలు, పరీక్షలు నిర్వహింపచేయుటకు చేపట్టిన చర్యలు, నేషనల్ మోనిటైజేషన్ పైప్ లైన్, న్యూ ప్రమోషన్ పాలసీ మొ॥నవి. ముఖ్యంగా ఈ సమావేశములో మ్యాన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ పై చర్చ జరిగింది. మేనేజ్‌మెంట్ తేది. 23-11-2021 న ఇచ్చిన ఆర్డర్స్‌లలో అన్ని క్యాడర్లలో పోస్టులు తగ్గించారు. ముఖ్యంగా జె.ఇ, ఒ.ఎస్., టి.టి. ఎ.టి.టి.లలో చాలా తగ్గించారు. దానిని వ్యతిరేకించాలని తీర్మానించారు. 3వ పే రివిజన్ పిట్‌మెంట్ పై కూడా చర్చ జరిగింది. చివరకు వేజ్ రివిజన్ కమిటీలోని ఎన్.ఎఫ్.టి.ఇ. మెంబర్లు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అందరు తెలియచేశారు. కారుణ్య నియామకాలపై కూడా చర్చ జరిగింది. దానిపై నున్న బ్యాన్‌ను ఎత్తి వేయించాలని సభ్యులు సూచించారు. తరువాత కారుణ్య నియామకాలు ఇప్పించటానికి కేంద్ర యూనియన్ చర్యలు గైకొనాలని అందరు తెలియజేశారు.

**సుదీర్ఘమైన చర్చల తర్వాత ఎన్.ఇ.సి. ఈ క్రింది నిర్ణయాలు తీసుకున్నది.**

1) కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశంలోని అన్ని కార్మిక సంఘాలు ఫిబ్రవరి 23, 24 తేదీలలో భారత్ బంద్ నిర్వహిస్తున్నారు. కావున మనము కూడా అందులో పాల్గొనాలని నిర్ణయించారు.

2) కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎన్.ఎఫ్.టి.ఇ. ఆందోళన కార్యక్రమము నిర్వహించాలని తీర్మానించారు. ఎప్పుడు జరుగాలనేది సి.హెచ్.క్యూ. తెలియచేస్తుంది. ముఖ్యమైన సమస్యలు (ఎ) మిగిలియున్న క్యాజువల్

మజ్దూర్లను రెగ్యులర్ చేయించుట (బి) కారుణ్య నియామకాలపై నున్న బ్యాన్ ఎత్తివేయించి కారుణ్య నియామకాలు జరిపించుట (సి) తేది. 01-01-2020 నుండి తేది. 31-01-2022 వరకు సూపర్ అనివేశనలో వెళ్ళిన వారి పోస్టులను కూడా రద్దు చేశారు. లైవ్ క్యాడర్లు అయిన టి.టి, ఒ.ఎస్, జె.ఇ, ఎ.టి.టి.ల పోస్టులు కూడా రద్దు చేశారు. ఇది సరియైన విధానము కాదు. ఈ పద్ధతిని వ్యతిరేకించాలని తీర్మానించారు. అంతకు ముందు వి.ఆర్.ఎస్.లో వెళ్ళిన 80 వేల పోస్టులు తేది. 01-02-2020 నుండి అబాలిష్ అయినవి.

3. ఇ.ఆర్.పి. ద్వారా క్యాజువల్ మజ్దూర్లు పేమెంట్‌లు పొందుతున్నారు. కావున వారిని యూనియన్‌లలో సభ్యత్వం నమోదు చేయించుటకు మరియు వారి నుండి యూనియన్ చందా వసూలు చేయుట గూర్చి కూడా సి.హెచ్.క్యూ. చర్యలు గైకొనాలని తీర్మానించనైనది.

4. కరోనా కారణంగా, 19-01-2022 న జరుగవలసిన 3వ వే రివిజన్ కమిటీ సమావేశము వాయిదా పడింది. తరువాత ఎప్పుడు జరిగేది తెలియచేస్తామన్నారు.

5. జనవరి 2022 నుండి 4.8% ఐ.డి.ఎ. పెరిగింది. అంటే మొత్తం 179.3% + 4.8%-184.1%. తేది. 01-01-2022 నుండి 184.1% ఐ.డి.ఎ. వర్తిస్తుంది. దీనిపై ఇంకా డి.పి.ఇ. ఉత్తర్వులు ఇవ్వలేదు.

6. పెన్షన్ కంట్రి బ్యూషన్ ఫండ్ సెప్టెంబర్ 2020 వరకు 53 కోట్లు కార్పొరేటు ఆఫీస్ సంబంధిత హెడ్స్‌కు జమ చేసిందని తెలియచేశారు.

7. తేది. 01-10-2000 తరువాత ఆపాయింట్ అయిన వారిలో 1100 మంది వి.ఆర్.ఎస్. తీసుకున్నారు. వారికి రావలసిన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రాలేదని ఎన్.ఎఫ్.టి.ఇ., సి.ఎం.డి. గారి దృష్టికి తెచ్చింది. దానిపై కార్పొరేటు ఆఫీసులో పెన్షన్ సెల్ ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 253 మంది ఉద్యోగులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ / పెన్షన్ ఇవ్వటానికి నిర్ణయానికి వచ్చినట్లు కార్పొరేట్ ఆఫీస్ తెలియజేసింది.

8. ప్రమోషన్ పరీక్షలు గురించి కార్పొరేటు ఆఫీసు సర్కిల్స్ నుండి వెకెన్సీలు తెలుసుకుంటున్నారు. అవి రాగానే రోష్టర్ (ఎస్సీ, ఎస్టీ)లు కూడా లెక్క కట్టాలి. ఆ తరువాత పరీక్షల గురించి నోటిఫికేషన్ వెలుబడునని తెలుస్తుంది. దానికి టైం ఫ్రేమ్ చెప్పటం కష్టము, ఎందుకంటే కరోనా కారణంగా కార్పొరేట్ ఆఫీసు లిమిటెడ్‌గా పని చేస్తున్నది గ్రహించాలి.

9. జె.ఇ. క్యాడర్ వారి రూల్ -8, రూల్ -9 ట్రాన్స్‌ఫర్స్‌లపై డైరెక్టర్ (హెచ్.ఆర్), సి.ఎం.డి. గార్లతో మన ప్రధాన కార్యదర్శి గారు సుదీర్ఘంగా చర్చించినారు. దానిపై నిర్ణయాలు రాగలవని ఆశిస్తున్నాను.

10. డిసంబర్ నెలలో బి.ఎస్.ఎన్.ఎల్. 23.5 లక్షల మొబైల్ కనక్షన్స్ ఇచ్చింది. అన్ని రాష్ట్రాల కంటే యు.పి. (ఇ) సర్కిల్ 2, 23, 348 కనక్షనులు ఇచ్చింది. వారికి ధన్యవాదములు.

11. కా॥ ఒ.పి. గుప్తాగారు జన్మించి తేది. 08-04-2022 నాటికి 100 సం॥లు పూర్తి అవుతుంది. దానిని దృష్టిలో పెట్టుకొని ఢిల్లీలో ఒక పెద్ద సమావేశము ఏర్పాటు చేయాలని ఎన్.ఇ.సి.లో నిర్ణయించినారు. ఆ సమావేశాలకు సర్కిల్ కార్యర్శులు, కార్యవర్గ సభ్యులు కూడా హాజరు కావాలని నిర్ణయించటం జరిగింది.

**విప్లవాభివందనములతో...**

విజ్ఞప్తి:-
కా॥ ఒ.పి. గుప్తా గారి 9వ వర్ధంతి (తేది. 06-01-2022) సందర్భంగా సర్కిల్ యూనియన్ ఆఫీస్, మరియు తెలంగాణ జిల్లాలలో వారికి నివాళులు అర్పించడం జరిగింది. ఆ కార్యక్రమంలో పాల్గొన్న కామ్రేడ్లకు ధన్యవాదములు

(ఎ.రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

**ఎన్.ఎఫ్.టి.ఇ.జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లీవ్ బి.ఎస్.ఎన్.ఎల్.**